క్లుప్తంగా

ప్రత్యేక వైద్యశిబిరాలు



కాసర్లపహాడ్‌లో ఏర్పాటు చేసిన వైద్యశిబిరంలో పాల్గొన్న వైద్యసిబ్బంది

అర్వపల్లి : ప్రజాపాలన గ్రామ సభల సందర్భంగా ప్రజలు పెద్ద ఎత్తున దరఖాస్తులు చేసుకోవడానికి వస్తుండటంతో సభలు నిర్వహించే గ్రామాల్లో ప్రత్యేక వైద్య శిబిరాలను నిర్వహిస్తున్నారు. గురువారం మండల పరిధిలోని కాసర్లపహాడ్, వేల్పుచర్ల, నాణ్యతండాల్లో వైద్య సిబ్బంది ప్రత్యేక వైద్య శిబిరాలను ఏర్పాటు చేసి అవసరమైన వారికి మందులు పంపిణీ చేశారు. కార్యక్రమంలో సీహెచ్‌ఓ చరణ్, ఎంఎల్‌హెచ్‌పీ గౌతమి, ఏఎన్‌ఎం శ్వేత, ఆశా కార్యకర్తలు అన్నపూర్ణ, సుజాత, శాంతి పాల్గొన్నారు.

గృహజ్యోతి పథకం కోసం ప్రత్యేక కౌంటర్

ప్రజాపాలన గ్రామసభల సందర్భంగా విద్యుత్ సిబ్బంది గురువారం పలు గ్రామాల్లో ప్రత్యేక కౌంటర్‌లు ఏర్పాటు చేసుకొని ప్రజలకు అవగాహన కల్పించారు. ప్రజాపాలన సభలో దరఖాస్తు చేసుకొనే వారికి 200 యూనిట్ల ఉచిత విద్యుత్ విషయమై విద్యుత్ వినియోగం వివరాలను నమోదు చేయించారు. ఈ కార్యక్రమంలో మండల సబ్‌ఇంజనీర్ గిరిబాబు, లైన్‌మెన్ గోదల శ్యాంసుందర్‌రెడ్డి పాల్గొన్నారు.

ధనుర్మాస పూజలు



ఆలయంలో మంగళహారతులతో పూజలు చేస్తున్న అర్చకులు, భక్తులు

అర్వపల్లి : జాజిరెడ్డిగూడెంలోని శ్రీయోగానంద లక్ష్మీనర్సింహస్వామి ఆలయంలో ధనుర్మాసోత్సవాలు కొనసాగుతున్నాయి. ఉత్సవాల్లో భాగంగా గురువారం మహిళలు మంగళహారతులతో తరలివచ్చి పూజలు చేశారు. గోదాదేవికి కుంకుమార్చన కార్యక్రమాన్ని నిర్వహించారు. అలాగే తులసి అర్చన, విష్ణుసహస్ర పారాయణం జరిపారు. ఈ కార్యక్రమంలో అర్చకులు అర్వపల్లి రాంబాబుఅయ్యంగార్, పవన్‌కుమార్, భక్తులు పాల్గొన్నారు.

బస్సు సౌకర్యం కల్పించాలని వినతి

ఆత్మకూర్(ఎస్) : ఖమ్మం డిపో నుంచి సూర్యాపేట జిల్లా ఆత్మకూరు మండలంలోని మక్తా కొత్తగూడెం, మిద్దనపల్లి గ్రామాలకు బస్సు సౌకర్యం కల్పించాలని కాంగ్రెస్ నాయకుడు బద్దం ప్రవీణ్‌రెడ్డి కోరారు. ఈ మేరకు గురువారం ఖమ్మం డిపో మేనేజర్‌కు వినతిపత్రం అందించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ఆత్మకూరు మండలంలోని పలు గ్రామాల ప్రజలు వైద్యం కోసం, వ్యాపార రీత్యా ఖమ్మం వెళ్తుంటారని తెలిపారు. బస్సు సౌకర్యంలేక ప్రైవేట్ వాహనాలను ఆశ్రయించడంతో ప్రమాదాల బారిన పడుతున్నారని, అధికారులు వెంటనే బస్సు సౌకర్యం కల్పించాలని కోరారు.

ఆర్థికసాయం అందజేత

పెన్‌పహాడ్ : చీదెళ్ల గ్రామానికి చెందిన కాంగ్రెస్ సీనియర్ నాయకుడు రాయిశెట్టి పెద వెంకయ్య ఇటీవల అనారోగ్యంతో మృతి చెందాడు. దీంతో గురువారం మృతుడి కుటుంబాన్ని పలువురు కాంగ్రెస్ నాయకులు పరామర్శించి రూ. 10వేల ఆర్థికసాయం అందజేశారు. కార్యక్రమంలో ఎడ్ల వెంకట్‌రెడ్డి, రణబోతు శ్రీనివాస్‌రెడ్డి, వరికల్లు శ్రీను, గొట్టిపర్తి గోపయ్య, చింత రాంబాబు, కామళ్ల లింగయ్య, వెన్న అంజిరెడ్డి, మామిడి పరశురాములు, నక్కల సతీష్, తుమ్మల రాములు, పల్లె భిక్షంరెడ్డి, గొబ్బి ప్రవీణ్, గోవర్ధన్ తదితరులు పాల్గొన్నారు.



బాధిత కుటుంబానికి ఆర్థికసాయం అందజేస్తున్న కాంగ్రెస్ నాయకులు

అర్హులకు పథకాల కోసమే 'ప్రజా పాలన'

- కలెక్టర్ వెంకట్రావు
- ప్రారంభమైన గ్రామ సభలు



తిరుమలగిరి : బండ్లపల్లిలో మాట్లాడుతున్న కలెక్టర్ వెంకట్రావు, పాల్గొన్న తుంగతుర్తి ఎమ్మెల్యే మందుల సామేల్



ఆత్మకూర్ (ఎస్) : దుబ్బతండాలో అధికారులతో మాట్లాడుతున్న అదనపు కలెక్టర్ ప్రియాంక



నాగారం : లక్ష్మాపురంలో దరఖాస్తులను స్వీకరిస్తున్న ఎమ్మెల్యే మందుల సామేల్



అర్వపల్లి : కాసర్లపహాడ్‌లో మాట్లాడుతున్న ఎంపీపీ మన్నె రేణుకలక్ష్మీనర్సయ్యయాదవ్



మద్దిరాల : రామచంద్రాపురంలో దరఖాస్తులు స్వీకరిస్తున్న మండల స్పెషల్ ఆఫీసర్ శ్రీధర్

తిరుమలగిరి : అర్హులైన ప్రతి ఒక్కరికీ సంక్షేమ పథకాలు అందించడానికే రాష్ట్ర ప్రభుత్వం ప్రజా పాలన కార్యక్రమం ఏర్పాటు చేసిందని కలెక్టర్ వెంకట్రావు తెలిపారు. తిరుమలగిరి మండలం బండ్లపల్లి గ్రామంలో ప్రజా పాలన కార్యక్రమాన్ని గురువారం స్థానిక ఎమ్మెల్యే మందుల సామేల్‌తో కలిసి ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా మాట్లాడారు. అర్హులైన ప్రతి ఒక్కరి నుంచి దరఖాస్తులు తీసుకోవాలని అధికారులకు సూచించారు. కార్యక్రమంలో నియోజకవర్గ ప్రత్యేకాధికారి కిరణ్ కుమార్, అడిషనల్ ఎస్పీ నాగేశ్వర్ రావు, ఎంపీపీ స్నేహలత, సర్పంచ్ సోమలక్ష్మి, ఎంపీటీసీ జుమ్మిలాల్, తహసీల్దార్ రమణారెడ్డి, మండల ప్రత్యేకాధికారి మారయ్య, ఏఓ వెంకటేశ్వర్లు పాల్గొన్నారు.

దరఖాస్తు చేసుకోవాలి...

ప్రభుత్వం ప్రవేశపెట్టిన గ్యారంటీలకు అర్హులైన వారంతా దరఖాస్తు చేసుకోవాలని ఎంపీడీఓ ఉమేష్ చారి కోరారు. గురువారం మండలంలోని మొండిచింత తండాలో ప్రజా పాలన గ్రామ సభ నిర్వహించారు. కార్యక్రమంలో స్పెషల్ ఆఫీసర్ నగేష్, ఎంఈఓ శాంతయ్య, కృష్ణ పాల్గొన్నారు.

ఆత్మకూర్ (ఎస్) : అర్హులందరూ ప్రభుత్వ సంక్షేమ పథకాలకు దరఖాస్తు చేసుకోవాలని అదనపు కలెక్టర్ ప్రియాంక తెలిపారు. గురువారం బోరింగ్ తండా, దుబ్బ తండాల్లో నిర్వహిస్తున్న ప్రజా పాలన గ్రామ సభల కార్యక్రమాలను ఆమె పరిశీలించి మాట్లాడారు. దరఖాస్తు చేసుకున్న ప్రతి ఒక్కరూ రసీదును పొందాలని సూచించారు.

సద్వినియోగం చేసుకోవాలి : ఆర్డీఆర్

ప్రజాపాలన గ్రామ సభల్లో అర్హులందరూ పథకాలకు దరఖాస్తు చేసుకోవాలని మాజీ మంత్రి రాంరెడ్డి దామోదర్ రెడ్డి కోరారు. గురువారం బోరింగ్ తండాలో నిర్వహిస్తున్న ప్రజా పాలన గ్రామ సభలను సందర్శించి అధికారులతో, లబ్ధిదారులతో మాట్లాడారు. ఈ కార్యక్రమంలో కొప్పుల వేణారెడ్డి, చింతపల్లి రమేష్, కౌన్సిలర్ శ్రీనివాస్, రవీందర్, జాటోతు పెద్ద శ్రీను తదితరులు పాల్గొన్నారు.

గ్రామ సభలు ప్రారంభం..

మండల పరిధిలోని దుబ్బ తండా, ఖాసీంగూడెం, బోరింగ్ తండా, కొత్త తండాల్లో అధికారులు గురువారం ప్రజాపాలన గ్రామ సభలు నిర్వహించారు. దరఖాస్తు పత్రాలను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమాల్లో ప్రత్యేక అధికారులు వెంకట్ రెడ్డి, నాగేంద్ర శర్మ, ఎంపీడీఓ మల్సూర్ నాయక్, తహసీల్దార్ కృష్ణయ్య, డిప్యూటీ తహసీల్దార్ పుష్ప, ఎంపీఓ సంజీవ, ఏఓ దివ్య, సర్పంచ్‌లు రవీందర్, రమేష్, మంగమ్మ, సుశీల, శ్రీనివాస్ పాల్గొన్నారు.

సూర్యాపేట రూరల్ : అర్హులైన ప్రతి ఒక్కరూ ప్రభుత్వం అందిస్తున్న గ్యారంటీ పథకాలకు దరఖాస్తు చేసుకోవాలని ఎంపీడీఓ శ్రీనివాసరావు, ఇరిగేషన్ ఈఈ భద్రునాయక్ అన్నారు. గురువారం ఆరెగూడెం గ్రామంలో ప్రజల నుంచి దరఖాస్తులను స్వీకరించారు. ఈ కార్యక్రమంలో జెడ్పీటీసీ జీడి భిక్షం, రూరల్ ఎస్ఐ సాయిరాం, వైస్ ఎంపీపీ రామసాని శ్రీనివాస్ నాయుడు, సర్పంచ్ పులగం స్వాతిరాఘవరెడ్డి, అధికారులు పాల్గొన్నారు.

ప్రజా పాలన గ్రామ సభల పరిశీలన

చివ్వెంల : రాష్ట్రంలో పేదల అభివృద్ధే కాంగ్రెస్ పార్టీ ధ్యేయమని మాజీ మంత్రి రాంరెడ్డి దామోదర్‌రెడ్డి అన్నారు. గురువారం ప్రజా పాలన కార్యక్రమంలో భాగంగా గుంపుల గ్రామంలో నిర్వహిస్తున్న దరఖాస్తుల స్వీకరణ కార్యక్రమాన్ని పరిశీలించి మాట్లాడారు. కార్యక్రమంలో మండల అధ్యక్షుడు ధరావతు వీరన్న నాయక్, మాజీ జెడ్పీటీసీ చింతమళ్ల రమేష్, లింగారెడ్డి, శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

కాంగ్రెస్‌తోనే అభివృద్ధి సాధ్యం : ఆర్డీఆర్

పెన్‌పహాడ్ : కాంగ్రెస్ ప్రభుత్వ హయాంలోనే పేదల అభివృద్ధి సాధ్యమవుతుందని మాజీ మంత్రి రాంరెడ్డి దామోదర్‌రెడ్డి అన్నారు. గురువారం మండల కేంద్రంలో అభయ హస్తం దరఖాస్తుల పంపిణీని పరిశీలించారు. కార్యక్రమంలో కొప్పుల వేణారెడ్డి, పార్టీ మండల అధ్యక్షుడు సురేష్‌రావు, ఒగ్గు సైదులు, భూక్య సందీప్‌రాథోడ్ పాల్గొన్నారు.

దరఖాస్తుల స్వీకరణ..

గూడెపుకుంట, జల్మాలకుంట, చినగారకుంట తండా, చిన సీతారాంతండా గ్రామాల్లో అర్హులైన అభ్యర్థుల నుంచి దరఖాస్తులను స్వీకరించారు. ఈ కార్యక్రమంలో తహసీల్దార్ మహేందర్‌రెడ్డి, ఎంపీడీఓ శ్రీనివాస్, మండల ప్రత్యేక అధికారి రాంపతి, విద్యుత్ ఏఈ పావని, ఎస్ఐ వెంకన్నగౌడ్, ఆర్ఐ స్వప్న, ఏపీఓ రవి పాల్గొన్నారు.

అర్వపల్లి : ప్రజా పాలన గ్రామ సభలను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని ఎంపీపీ మన్నె రేణుక లక్ష్మీనర్సయ్యయాదవ్ కోరారు. గురువారం కాసర్లపహాడ్‌లో జరిగిన ప్రజాపాలన గ్రామసభలో పాల్గొని మాట్లాడారు. అలాగే నాణ్యతండా, వేల్పుచర్ల గ్రామాల్లో కూడా గ్రామసభలను నిర్వహించారు. కార్యక్రమంలో మండల ప్రత్యేక అధికారి రామారావునాయక్, డీసీసీ ఉపాధ్యక్షుడు దరూరి యోగానందచారి, తహసీల్దార్ జక్కర్తి శ్రీనివాసులు, ఎంపీఓ సందీప్‌కుమార్, డీటీ కంట్లమయ్య, సర్పంచ్‌లు అధికారులు పాల్గొన్నారు.

చివ్వెంల: పథకాలను సద్వినియోగం చేసుకోవాలని తహసీల్దార్ రంగారావు, ఎంపీడీఓ లక్ష్మి అన్నారు. గురువారం భీమ్లాతండా, మొగ్గయ్యగూడెం, గుంపుల, తుల్జారావుపేట గ్రామాల్లో దరఖాస్తుల స్వీకరణ కార్యక్రమంలో పాల్గొని మాట్లాడారు.

తుంగతుర్తి : ప్రజాపాలన కార్యక్రమాన్ని ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని తహసీల్దార్ యాదగిరిరెడ్డి అన్నారు. గురువారం సింగారంతండా, బాపన్‌బావితండా, దేవునిగుట్టతండా, కాశీతండాల్లో నిర్వహించిన ప్రజా పాలన కార్యక్రమంలో పాల్గొని మాట్లాడారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీఓ భీంసింగ్, ఆర్ఐ రవీందర్‌రెడ్డి, సర్పంచ్‌లు పద్మ, వెంకన్న, ఫాతిమా, అధికారులు పాల్గొన్నారు.

మద్దిరాల : ప్రజలు ప్రభుత్వ పథకాలకు దరఖాస్తు చేసుకోవాలని మండల స్పెషల్ ఆఫీసర్ శ్రీధర్ అన్నారు. గురువారం రామచంద్రాపురం, రెడ్డిగూడెం, కుంటపల్లి, చౌళ్లతండాలో గ్రామ సభలను ఏర్పాటు చేసి దరఖాస్తులను స్వీకరించారు. ఈ కార్యక్రమంలో తహసీల్దార్ అమీన్‌సింగ్, ఎంపీడీఓ సరోజ, ఏఓ వికాస్ పాటిల్, విద్యుత్ ఏఈ మేఘన, ఎంపీఓ రాజేష్, సర్పంచ్‌ల ఫోరం మండల అధ్యక్షుడు కుందూరు విష్ణువర్ధన్‌రెడ్డి పాల్గొన్నారు.

నాగారం : ప్రజా పాలన కార్యక్రమాన్ని ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని డీఎల్‌పీఓ, మండల ప్రత్యేక అధికారి సాంబిరెడ్డి అన్నారు. గురువారం మాచిరెడ్డిపల్లి, పేరబోయినగూడెం, శాంతినగర్, లక్ష్మాపురం గ్రామాల్లో నిర్వహించిన ప్రజా పాలన కార్యక్రమంలో పాల్గొని మాట్లాడారు. ఈ కార్యక్రమంలో తహసీల్దార్ బ్రహ్మయ్య, ఎంపీడీఓ జి.శోభారాణి, ఎంపీపీ కూరం మణివెంకన్న, సర్పంచ్‌లు పసుపులేటి ప్రేమలతవెంకట్‌రెడ్డి, తీగుళ్ల స్వరూపప్రశాంత్, నాగుల్‌మీరా, ఏఓ గణేష్ పాల్గొన్నారు.

ప్రజా సంక్షేమమే ధ్యేయం..

నాగారం : ప్రజా సంక్షేమమే ధ్యేయంగా కాంగ్రెస్ ప్రభుత్వం పనిచేస్తోందని ఎమ్మెల్యే సామేల్ అన్నారు. గురువారం లక్ష్మాపురం గ్రామంలో అభయహస్తం గ్యారంటీల దరఖాస్తుల స్వీకరణను ప్రారంభించారు. కార్యక్రమంలో నియోజకవర్గ ప్రత్యేక అధికారి డీఆర్‌డీఓ కిరణ్‌కుమార్, పీఆర్‌ఈఈ, మండల ప్రత్యేక అధికారి వెంకటేశ్వర్లు, ఎంపీడీఓ గాలి శోభారాణి, పీఆర్ డీఈఈ కొండయ్య, ఎంపీపీ కూరం మణివెంకన్న, సర్పంచ్ కుంటపల్లి సుధాకర్, ఎంపీటీసీ ఏగూరి మంజుల పాల్గొన్నారు.

అర్హులైన ప్రతి ఒక్కరికీ పథకాలు

నూతనకల్ : అర్హులకు ప్రభుత్వ పథకాలను అందించనున్నట్లు అధికారులు తెలిపారు. గురువారం సోమ్లాతండా, బక్కహేమ్లా తండా, బిక్కుమళ్ల, దిర్శనపల్లి గ్రామాల్లో లబ్ధిదారుల నుంచి దరఖాస్తులను స్వీకరించారు. కార్యక్రమంలో స్పెషల్ అధికారులు సుధాకర్‌రెడ్డి, హరికిషన్, తహసీల్దార్ శ్రీనివాసరావు, ఎంపీడీఓ ఇందిర, ఎస్ఐ నరేష్ పాల్గొన్నారు.



ఆత్మకూర్ (ఎస్) : కొత్తతండాలో ప్రజాపాలన దరఖాస్తులపై అధికారులతో మాట్లాడుతున్న మాజీ మంత్రి దామోదర్‌రెడ్డి



సూర్యాపేట రూరల్ : ఆరెగూడెంలో అభ్యర్థుల నుంచి దరఖాస్తులు స్వీకరిస్తున్న అధికారులు



చివ్వెంల : భీమ్లాతండాలో దరఖాస్తులు స్వీకరిస్తున్న అధికారులు



పెన్‌పహాడ్ : గూడెపుకుంట తండాలో..



తుంగతుర్తి : సింగారంతండాలో..



నూతనకల్ : బిక్కుమళ్లలో..

నేడు విద్యుత్ ప్రజావాణి

చివ్వెంల : విద్యుత్ వినియోగదారుల ప్రజావాణి కార్యక్రమాన్ని సద్వినియోగం చేసుకోవాలని సూర్యాపేట విద్యుత్ ఏడీఈ రాములు నాయక్ గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. దురాజ్‌పల్లి గ్రామ శివారులోని విద్యుత్ సబ్‌స్టేషన్‌లో శుక్రవారం ఈ కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు తెలిపారు. చివ్వెంల, పెన్‌పహాడ్, ఆత్మకూర్(ఎస్) మండలాల పరిధిలోని 33/11 కేవీ సబ్‌స్టేషన్ల వినియోగదారులు తమ సమస్యలను పరిష్కరించుకోవాలని కోరారు. ఈ కార్యక్రమానికి జిల్లా ఉన్నతాధికారులు హాజరుకానున్నట్లు తెలిపారు. ఉదయం 8 గంటల నుంచి మధ్యాహ్నం 12 గంటల వరకు కార్యక్రమం నిర్వహించనున్నట్లు పేర్కొన్నారు.

చోరీని పోలీసులు ఛేదించాలి

అర్వపల్లి : తిమ్మాపురం జెడ్పీహెచ్‌ఎస్‌లో జరిగిన చోరీని పోలీసులు వెంటనే ఛేదించాలని గ్రామ సర్పంచ్ పాలెల్లి సురేష్, పీఏసీఎస్ మాజీ చైర్మన్ ఇందుర్తి వెంకట్‌రెడ్డి, మాజీ సర్పంచ్ జీడి వీరస్వామి డిమాండ్ చేశారు. గురువారం వారు పాఠశాలను సందర్శించి చోరీకి సంబంధించిన వివరాలను ఇన్‌చార్జ్ హెచ్‌ఎం రవీందర్‌ను అడిగి తెలుసుకున్నారు. ఈ పాఠశాలలో సుమారు రూ.2లక్షల విలువ చేసే ఎల్‌ఈడీ బ్యాటరీలు, డ్రమ్స్, మోటార్లు చోరీ అయినట్లు గుర్తించారని చెప్పారు. చోరీ జరిగిన వస్తువులను వెంటనే రికవరీ చేయాలని, ఇలాంటి సంఘటనలు పునరావృతం కాకుండా చూడాలని పోలీసులను కోరారు. చోరీకి పాల్పడిన దొంగలను వెంటనే గుర్తించి కఠినంగా శిక్షించాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో వేములకొండ ఉప్పలయ్య, రత్నం మల్లేషం, బొడ్డు వెంకన్న, వెంకటనర్సు, నిమ్మమ్మ, కనకమ్మ, అవిలయ్య, లక్ష్మాజీ, సంతోష్, వెంకట్‌రెడ్డి, కోటిరెడ్డి, వాసుదేవరెడ్డి, సైదులు తదితరులు పాల్గొన్నారు.

ఆలయంలో అభివృద్ధి పనులు ప్రారంభం



పనులను ప్రారంభిస్తున్న భక్త మండలి సభ్యులు

అర్వపల్లి : జాజిరెడ్డిగూడెంలోని శ్రీయోగానందలక్ష్మీనర్సింహస్వామి ఆలయంలో సుమారు రూ. 30లక్షల దాతల సహకారంతో చేపట్టే వివిధ అభివృద్ధి పనులను గురువారం ప్రారంభించారు. ఆలయం ఎదుట షెడ్ నిర్మాణ పనులను ప్రారంభించారు. ఆలయ అభివృద్ధికి దాతలు సహకరించాలని భక్త మండలి సభ్యులు కోరారు. కార్యక్రమంలో భక్తులు, గ్రామస్తులు భక్త మండలి సభ్యులు పాల్గొన్నారు.

బీఆర్‌ఎస్ నాయకుడిపై దాడి చేయడం సరికాదు

అర్వపల్లి : కాసర్లపహాడ్ గ్రామానికి చెందిన బీఆర్‌ఎస్ నాయకుడు మెండె సురేష్‌పై కాంగ్రెస్ నాయకులు మూకుమ్మడిగా దాడిచేసి గాయపర్చడాన్ని ఖండిస్తున్నట్లు బీఆర్‌ఎస్ మండల అధ్యక్షుడు గుండగాని సోమేష్‌గౌడ్, జెడ్పీటీసీ వీరప్రసాద్‌యాదవ్ తెలిపారు. గురువారం విలేకరులతో మాట్లాడారు. సురేష్‌పై దాడిచేసిన వారిని పోలీసులు వెంటనే అరెస్ట్ చేసి కఠినంగా శిక్షించాలని డిమాండ్ చేశారు.

మాలధారుల ఇరుముడి

చివ్వెంల : చివ్వెంల మండలం జయరాంగుడితండాలోని శ్రీఉదయ్ హనుమాన్ ఆలయంలో గురువారం హనుమాన్ మాలధారులు ఇరుముడి కార్యక్రమాన్ని వైభవంగా నిర్వహించారు. 40 రోజులుగా ప్రత్యేక పూజలు ని ర్వహించిన మాలధారులు కొండగట్టుకు బయలుదేరారు. కార్యక్రమంలో గురుస్వామి హాలవత్ బాలు, రమేష్, సంతోష్, గిరి, వెంకన్న, మనోజ్, వినోద్, మహేష్, వెంకన్న, దేవులా, శంకర్ తదితరులు పాల్గొన్నారు.

శ్రీవేంకటేశ్వరస్వామి బ్రహ్మోత్సవాలు



స్వామి వారి కల్యాణం నిర్వహిస్తున్న అర్చకులు

సూర్యాపేట రూరల్ : మండల పరిధిలోని రాజానాయక్ తండాలో శ్రీ అభయ పీఠ సహిత భూ నీళాసమేత ద్వాదశ శ్రీ వేంకటేశ్వర స్వామి బ్రహ్మోత్సవాలను గురువారం తండావాసులు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఉదయం శ్రీ విశ్వక్సేన ఆరాధన, పుణ్యాహవచనం, రక్షాబంధనం, అగ్ని ప్రతిష్ఠ, మూలమంత్రహోవనం, పూర్ణాహుతి వంటి కార్యక్రమాలు నిర్వహించారు. శ్రీ భూనీళా సమేత శ్రీ వేంకటేశ్వర స్వామి కల్యాణాన్ని మేళతాళాలు, డప్పు చప్పుళ్లతో ఘనంగా నిర్వహించారు. శ్రీ వేంకటేశ్వర స్వామి కల్యాణ మహోత్సవానికి మాజీ మంత్రి, ఎమ్మెల్యే గుంటకండ్ల జగదీష్‌రెడ్డి, మాజీ మంత్రి రాంరెడ్డి దామోదర్‌రెడ్డిలు హాజరై ప్రత్యేక పూజలు చేశారు. ఈ కార్యక్రమంలో దేవాలయం ప్రధాన అర్చకుడు శ్రీమాన్ నల్లాన్ చక్రవర్తులు వేణుగోపాలచార్యులు, సర్పంచ్ లోనావత్ అశోక్ నాయక్, ఎంపీటీసీ లోనావత్ శాంతబాయి, ఆలయ కమిటీ సభ్యులు లునావత్ రమేష్‌నాయక్, శంకర్ నాయక్, కిషన్ సింగ్, అన్నదాతలు లోనావత్ గిరిధర్‌నాయక్, లోనావత్ రాజానాయక్ పాల్గొన్నారు.

ఘనంగా కాంగ్రెస్ పార్టీ ఆవిర్భావ దినోత్సవం



తిరుమలగిరి : బండ్లపల్లిలో కాంగ్రెస్ జెండాను ఆవిష్కరిస్తున్న ఎమ్మెల్యే సామేల్



తిరుమలగిరిలో ఇందిరాగాంధీ చిత్రపటానికి పూలమాలలు వేస్తున్న డీసీసీ అధ్యక్షుడు వెంకన్న

తిరుమలగిరి : కాంగ్రెస్ ఆవిర్భావ దినోత్సవాన్ని తిరుమలగిరి మండలంలో కాంగ్రెస్ ఆధ్వర్యంలో గురువారం ఘనంగా నిర్వహించారు. తిరుమలగిరిలోని పార్టీ కార్యాలయంలో కాంగ్రెస్ జిల్లా అధ్యక్షుడు చెవిటి వెంకన్నయాదవ్, బండ్లపల్లి గ్రామంలో తుంగతుర్తి ఎమ్మెల్యే మందుల సామేల్‌లు కాంగ్రెస్ పార్టీ జెండాలను ఎగురవేశారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షుడు వై.నరేష్, పట్టణ అధ్యక్షుడు పేరాల వీరేష్, జుమ్మిలాల్, అశోక్ రెడ్డి, బత్తుల శ్రీను, కందుకూరి లక్ష్మయ్య, సుధాకర్, మల్లయ్య, రాము, అబ్బాస్, సోమేష్ తదితరులు పాల్గొన్నారు.

అర్వపల్లి : కాంగ్రెస్ పార్టీ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా మండల పరిధిలోని అర్వపల్లి, జాజిరెడ్డిగూడెం, తిమ్మాపురం, కాసర్లపహాడ్, కొమ్మాల, లోయపల్లి తదితర గ్రామాల్లో కాంగ్రెస్ నాయకులు గురువారం పార్టీ జెండాలను ఆవిష్కరించారు. ఆయా కార్యక్రమాల్లో డీసీసీ ఉపాధ్యక్షుడు దరూరి యోగానందచారి, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్ష, ఉపాధ్యక్షుడు అనిరెడ్డి రాజేందర్‌రెడ్డి, నర్సింగ శ్రీనివాస్‌గౌడ్, పార్టీ మండల అధ్యక్షుడు మోరపాక సత్యం, యూత్‌కాంగ్రెస్ నియోజకవర్గ, మండల అధ్యక్షులు వేల్పుల రమేష్, శిగ నసీర్‌గౌడ్, సర్పంచ్ పాలెల్లి సురేష్, పీఏసీఎస్ మాజీ చైర్మన్ ఇందుర్తి వెంకట్‌రెడ్డి, లక్ష్మాజీ, జీడి వీరస్వామి, వెంకన్న, మేకల రాంబాబు, మహరాజు, కృష్ణమూర్తి, సుదర్శన్, ఉప్పలయ్య, శ్రీకాంత్ పాల్గొన్నారు.

నాగారం : భారత జాతీయ కాంగ్రెస్ పార్టీ ఆవిర్భావ దినోత్సవాన్ని గురువారం మండల కేంద్రంలో కాంగ్రెస్ నాయకులు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు తొడుసు లింగయ్య యాదవ్ పార్టీ జెండాను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్‌పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శి ఆకుల బుచ్చిబాబు, పాశం యాదవరెడ్డి, కన్నెబోయిన వెంకటభిక్షం, జాజుల వీరయ్య, ఎల్మకంటి సోమన్న, మంగదుడ్ల దశరథ, బయ్యం వెంకన్న, పంది శ్రీను, గుంటకండ్ల ముకుందారెడ్డి, పానుగంటి నర్సింహారెడ్డి, వంగూరి దామోదర్, బండగొర్ల జనార్దన్, కొలిపాక సాయికుమార్, సైదులు, రమేష్, యాకూబ్, లింగమల్లు తదితరులు పాల్గొన్నారు.

మద్దిరాల : త్యాగాల పునాదులపై ఏర్పడిన పార్టీ కాంగ్రెస్ అని కాంగ్రెస్ మండల అధ్యక్షుడు ముక్కాల అవిలమల్లు అన్నారు. కాంగ్రెస్ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా గురువారం మండల కేంద్రంలోని పార్టీ కార్యాలయంలో పార్టీ జెండాను ఆవిష్కరించి మాట్లాడారు. ఈ కార్యక్రమంలో నాయకులు పచ్చిపాల వెంకన్న, పాక అమృతమల్లు, బొబ్బిలి వెంకన్న, తాళ్లపెల్లి సురేష్, తీకుళ్ల సుధాకర్ రెడ్డి, మద్దెల భిక్షపతి, తదితరులు పాల్గొన్నారు.



అర్వపల్లిలో వేడుకల్లో పాల్గొన్న నాయకులు



నాగారంలో..



మద్దిరాలలో..

ప్రమాదకరంగా మూలమలుపులు

- కానరాని సూచిక బోర్డులు
- ప్రమాదాల బారిన పడుతున్న వాహనదారులు
- పట్టించుకోని సంబంధిత అధికారులు

మద్దిరాల : మద్దిరాల మండలంలోని పలు గ్రామాలకు వెళ్లే రహదారుల్లో మూలమలుపులు ప్రమాదాలకు నెలవుగా మారాయి. ఆయా రోడ్లలో ఉన్న మూలమలుపుల వద్ద ఎలాంటి సూచికబోర్డులు లేకపోవడంతో నిత్యం ప్రమాదాలు జరుగుతున్నాయి. పలుమార్లు ప్రమాదాలు చోటు చేసుకున్నా సంబంధిత అధికారులు పట్టించుకోవడం లేదని ప్రజలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ప్రధానంగా మండలంలో గుమ్మడవెల్లి నుంచి తూర్పుగూడెం వెళ్లేదారిలో 12చోట్ల, గుమ్మడవెల్లి నుంచి కర్విరాల వెళ్లే రహదారికి 6చోట్ల, మద్దిరాల నుంచి ముకుందాపురం వెళ్లేదారిలో 6చోట్ల, గోరెంట్ల రోడ్డులో 5చోట్ల మూలమలుపులు ఉన్నాయి. ఈ మూలమలుపుల వద్ద రోడ్డుకు ఇరువైపులా దట్టంగా కంపచెట్లు పెరగడంతో ఎదురుగా వచ్చే వాహనాలు కనిపించక వాహనదారులు ప్రమాదాల బారిన పడుతున్నారు. ఇక్కడ తరచూ ప్రమాదాలు సంభవిస్తున్నాయని స్థానిక ప్రయాణికులు వాపోతున్నారు. ఇప్పటికైనా సంబంధిత అధికారులు స్పందించి వెంటనే మూలమలుపుల వద్ద సూచిక బోర్డులు ఏర్పాటు చేయాలని, రోడ్డుకు ఇరువైపులా ఉన్నా కంపచెట్లను తొలగించి ప్రమాదాలను నివారించాలని ఆయా గ్రామాల ప్రజలు, వాహనదారులు, ప్రయాణికులు కోరుతున్నారు.



మద్దిరాల నుంచి ముకుందాపురం వెళ్లే రోడ్డులో ప్రమాదకరంగా ఉన్న మూలమలుపు

నిత్యం ప్రమాదాలు జరుగుతున్నాయి



మద్దిరాల నుంచి ముకుందాపురం, గుమ్మడవెల్లి నుంచి తూర్పుగూడెం వెళ్లే రహదారిలో అనేక చోట్ల మూలమలుపులు ప్రమాదకరంగా మారాయి. ఈ రహదారుల వెంటా నిత్యం ప్రమాదాలు జరుగుతున్నాయి. సంబంధిత అధికారులు స్పందించి సూచికబోర్డులను ఏర్పాటు చేయాలి.

\- చామకూరి లింగయ్యగౌడ్, కుక్కడం

రోడ్లవెంట కంపచెట్లను తొలగించాలి



గుమ్మడవెల్లి నుంచి తూర్పుగూడెం, గుమ్మడవెల్లి నుంచి కర్విరాలకు వెళ్లే రహదారి వెంట రోడ్డుకు ఇరువైపులా కంపచెట్లు అల్లుకుపోవడంతో ఎదురుగా వచ్చే వాహనాలు కనబడడం లేదు. దీంతో ప్రమాదాలు జరుగుతున్నాయి. సంబంధిత అధికారులు స్పందించి రోడ్ల వెంట ఉన్న కంపచెట్లను తొలగించాలి.

\- ఎస్‌కె.హమీద్, గుమ్మడవెల్లి

పెన్షనర్లకు 'నకారా' సేవలు చిరస్మరణీయం

కోదాడఅర్బన్ : పెన్షనర్లకు నకారా చేసిన సేవలు చిరస్మరణీయమని పెన్షనర్ల సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షుడు ఆర్.సీతారామయ్య అన్నారు. గురువారం కోదాడ పట్టణంలోని పబ్లిక్ క్లబ్ ఆడిటోరియంలో జాతీయ పెన్షనర్ల దినోత్సవాన్ని జిల్లా విశ్రాంత ఉద్యోగుల సంఘం ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా సంఘం నాయకులు పెన్షనర్లకు ఆరాధ్యుడైన నకారా చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం జిల్లా వ్యాప్తంగా ఉన్న పెన్షనర్ల సంఘాల కార్యవర్గాలను నాయకులు సత్కరించారు. అనంతరం సీతా రామయ్య మాట్లాడారు. ఈ కార్యక్రమంలో సంఘం జిల్లా అధ్యక్షుడు ఎన్.సుదర్శన్‌రెడ్డి, జిల్లా, నియోజవర్గ, మండల నాయకులు పాల్గొన్నారు.

సీసీరోడ్డు పనులకు శంకుస్థాపన

మోతె : కక్కాయలగూడెం గ్రామంలో మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి ఎంపీ నిధులతో చేపట్టనున్న సీసీ రోడ్డు నిర్మాణ పనులకు కాంగ్రెస్ గ్రామ శాఖ అధ్యక్షుడు కొండూరి సత్యం, మండల యువజన నాయకుడు అజిత్‌రెడ్డి శంకుస్థాపన చేశారు. కార్యక్రమంలో సర్పంచ్ యుగంధర్‌రెడ్డి, కటికం శ్రీను, కొండూరి లక్ష్మీనర్సు, నూకల నర్సిరెడ్డి పాల్గొన్నారు.